క్లుప్తంగా

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న చైర్‌పర్సన్‌ జ్యోతి

జగిత్యాల: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్‌ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్‌ చైర్‌ పర్సన్‌ అడువాల జ్యోతి అన్నారు. మంగళ వారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ఏవైనా సమస్యలుంటే ప్రతీ మంగళవారం నేరుగా తనకే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పట్టణ ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలన్నారు. తొలిరోజు సుమారు 20 మంది వివిధ సమస్య లపై దరఖాస్తు చేశారు. వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్‌ చిరంజీవి, అధికారు లు పాల్గొన్నారు.

కిరాణషాపుల్లో అధికారుల తనిఖీ



జరిమానా విధిస్తున్న అధికారులు

కోరుట్లటౌన్‌: కాలం చెల్లిన తినుబండారాలను వెంటనే దుకాణదారులు తొలగించాలని మున్సిపల్‌ కమిషనర్‌ బట్టు తిరుపతి అన్నారు. మంగళవారం పట్టణంలోని కిరాణం దుకాణాలను మున్సిపల్‌ కమిషనర్‌ ఆదేశాల మేరకు మంగళవారం సంబంధిత అధికారులు తనిఖీ చేశారు. సింగిల్‌ యూజ్‌ ప్లాస్టిక్‌ వాడు తున్న వారికి కాలం చెల్లిన తినుబండారులు షాపుల్లో ఉంచిన వారికి జరిమానాలు విధిం చారు. కిరాణ నిర్వాహకులు తినుబండారాల డేట్‌ పరిశీలించి, అమ్మకాలు చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతీసే విధంగా చేస్తే, చట్టరీత్యా కఠిన చర్యలు తీసు కుంటామని కమిషనర్‌ హెచ్చరించారు. ప్లాస్టిక్‌ వాడకాన్ని నిషేధించి, పర్యావరణానికి సహక రించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌ హెల్త్‌ అసిస్టెంట్‌ ప్రవీణ్‌కుమార్‌, వార్డు ఆఫీసర్‌ ప్రసాద్‌, మున్సిపల్‌ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన రాయికల్‌ మున్సిపల్‌ చైర్మన్‌



ఎమ్మెల్యేతో మున్సిపల్‌ చైర్మన్‌ హన్మండ్లు

రాయికల్‌: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు మార్‌ ఇటీవల కాంగ్రెస్‌ పార్టీలో చేరగా మంగ ళవారం జగిత్యాలలో ఎమ్మెల్యేను మున్సిపల్‌ చైర్మన్‌ మోరహన్మండ్లు, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్‌, ప్రధాన కార్యదర్శి తిరుపతిగౌడ్‌, బెజ్జంకి మోహన్‌, వొల్లెపు రాజేందర్‌, ప్రసాద్‌ నాయకులు కలిశారు.

సారంగాపూర్‌: బీర్‌పూర్‌ మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌ నాయకులు మంగళ వారం మండల అధ్యక్షుడు నారపాక రమేశ్‌ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్‌ సంజయ్‌కుమా ర్‌ను కలిశారు. ఎమ్మెల్యే ఇటీవల కాంగ్రెస్‌ పార్టీలో చేరగా, ఆయనను కలిసి తాము మీతో నడుస్తామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని చిలుక సురేశ్‌ అనే వ్యక్తి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆరోగ్యం గురిం చి తెలుసుకుని మెరుగైన వైద్యం అందిం చాలని సూచించారు.

'రాహుల్‌గాంధీ పార్లమెంట్‌ సభ్యత్వం రద్దు చేయాలి'

కోరుట్ల: పార్లమెంట్‌లో హిందువులపై అను చిత వ్యాఖ్యలు చేసిన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్‌ అగ్రనేత రాహుల్‌ గాంధీ పార్లమెంట్‌ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ నాయకు లు డిమాండ్‌ చేశారు. మంగళవారం పట్టణం లో మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఉద్దేశ పూర్వ కంగా హిందువులపై విషం చిమ్మారన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు రాహుల్‌ గాంధీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశ ఐక్య తకు భంగం కలిగించే విధంగా రాహుల్‌ గాం ధీ వ్యాఖ్యలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్య క్రమంలో మున్సిపల్‌ కౌన్సిలర్‌ పెండెం గణేశ్‌, బీజేపీ నాయకులు మాసం ప్రసాద్‌, పోతుగం టి శ్రీనివాస్‌ గౌడ్‌, జక్కుల ప్రవీణ్‌, కసుల గం గాధర్‌, కట్కం విజయ్‌, రంజిత్‌ రావు, సం జీవ్‌, క్రాంతి, ప్రశాంత్‌, పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు సాగునీరందేనా?

- అధ్వానంగా డిస్ట్రిబ్యూటరీ కాల్వలు
- నిధులు లేక మరమ్మతులకు నోచుకోని వైనం
- వానాకాలం సాగుకు కష్టమే



మూలరాంపూర్‌లో అధ్వానంగా కాల్వ



ఇబ్రహీంపట్నంలో కూలిపోయిన డీ 24 డిస్ట్రిబ్యూటర్‌ కాల్వ

ఇబ్రహీంపట్నం : కాకతీయ కాల్వ నుంచి డిస్ట్రి బ్యూటర్‌ కాల్వల ద్వారా వందలాది ఎకరాలకు ఖరీఫ్‌, రబీ పంటలకు సాగుకు నీరు అందిస్తు న్నారు. ఈ ఉపకాల్వలు మరమ్మతులకు నోచు కోకపోవడంతో చివరి ఆయకట్టుకు నీరందడం లేదు. ఇబ్రహీంపట్నం మండలంలోని కాకతీయ కాల్వ నుంచి 21 నుంచి 26 డిస్ట్రిబ్యూటర్‌ వరకు పంటలకు సాగునీరు అందుతుంది.డిస్ట్రిబ్యూటర్‌ కాల్వలు కూలిపోవడంతో చివరి వరకు నీరం దడం లేదు. ఉపకాల్వలకు మరమ్మతు చేపట్టి, చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాలని రైతులు ఇరిగేషన్‌ శాఖ అధికారులు, ప్రజాప్రతిని ధులను ఎన్నోసార్లు కోరినప్పటికీ నిధులు మం జూరు కాక మరమ్మతులకు నోచుకోవడం లేదు. శ్రీరాంసాగర్‌ ప్రాజెక్టు నిండిన తర్వాత కాకతీయ కాల్వకు నీటిని విడుదల చేసి, అనంతరం డిస్ట్రి బ్యూటర్‌ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు. నీటిని విడుదల చేస్తే చివరి ఆయకట్టుకు సాగు నీరందుతుందో లేదో అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడక్కడ కాల్వల్లో చెట్లు, చెత్తాచె దారం , బండరాళ్లతో నిండిపోవడంతో వాటిని తొలగించకపోవడంతో చివరి పంటలకు నీరు అం దే పరిస్థితి లేదు. ఇప్పటికైనా అధికారులు స్పం దించి డిస్ట్రిబ్యూటర్‌ కాల్వలకు మరమ్మతు చేపట్టి చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలని రైతు లు కోరుతున్నారు.

డిస్ట్రిబ్యూటర్‌ 24 మరమ్మతులకు రూ.64.10 లక్షలు

డిస్ట్రిబ్యూటర్‌ 24 కాల్వ మరమ్మతులకు రూ. 64.10 లక్షలతో అంచనాలు తయారు చేసి నిధుల మంజూరు కోసం పై అధికారులకు ప్రతిపాదనలు పంపించారు. ఈ నిధులు మంజురు కాగానే టెం డర్లు పిలిచి మరమ్మతుల పనులు చేపట్టనున్నారు.

వందలాది ఎకరాలకు సాగునీరు

మండలంలోని 5 డిస్ట్రిబ్యూటర్‌ కాల్వలతో సుమారు 6,104 ఎకరాలకు సాగు నీరందుతుంది. డిస్ట్రిబ్యూటర్‌ 21 కింద 120, 22 కింద 1660 ,24 కింద 2654, 25 పరిధిలో 1215, 26 డిస్ట్రిబ్యూటర్‌ కాల్వ కింద 454 ఎకరాల్లో పంటలు సాగవుతు న్నాయి. గత కొన్నేళ్లుగా కాల్వలు మరమ్మతులు లేక అక్కడక్కడ సిమెంట్‌ లైనింగ్‌లు, సైడ్‌ వాల్‌లు కూలిపోయి కాల్వలు తెగిపోయే పరిస్థితి నెలకొంది.

కాల్వలు పూడ్చి వేస్తున్న రైతులు

కాకతీయ కాల్వ నుంచి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా పం టపొలాలకు వెళ్లే కాల్వలను అక్కడక్కడ రైతులు పూడ్చి వేసి, కబ్జా చేసి, పంటలు వేస్తున్నారు. దీం తో చివరి ఆయకట్టుకు నీళ్లు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్వలను అక్రమిం చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిధులు లేక మరమ్మతుల చేపట్టడం లేదు



డిస్ట్రిబ్యూటర్‌ కాల్వల మరమ్మతులకు నిధులు మంజూరు కాకపోవడం తో పనులు చేపట్టడం లేదు. కాల్వల మరమ్మ తుకు నిధులు మం జూరు చేయాలని ఉన్నతాధికారులకు ప్రతిపా దనలు పంపించాం. ప్రభుత్వం నుంచి నిధు లు మంజూరు కాగానే టెండర్లు పిలిచి మర మ్మతు పనులు చేపడుతాం.

– వెంకటేశ్వర్లు, ఎస్సారెస్పీ ఈఈ, మెట్‌పల్లి

బకాయిలు విడుదల చేయాలని వినతి



ఎమ్మెల్సీకి వినతిపత్రం ఇస్తున్న కరస్పాండెంట్లు

జగిత్యాలటౌన్‌: మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ బకాయిలు విడుదల చేయాలని జిల్లాకు చెందిన ప్రైవేట్‌ కళాశాలల కరస్పాండెట్లు కోరారు. ఈమేరకు మంగళవారం ఇందిరాభవన్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను వేర్వేరుగా కలిసి విన తిపత్రం అందజేశారు. గత మూడేళ్లుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ బకాయిలు విడుదల చేయ కపోవడంతో కళాశాలలు నడపలేని స్థితిలో ఉన్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యాపకుల వేత నాలు, భవనాల అద్దెలు, ఇతర నిర్వహణ ఖర్చులు భారంగా మారాయన్నారు. గతేడాది ప్రభుత్వం కొన్ని నిధులు విడుదల చేసి ట్రెజరీ ద్వారా టోకెన్లు ఇచ్చినా ఇంతవరకు ఆ టోకెన్ల డబ్బులు విడుదల కాలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ బకాయిలు వెంటనే విడుదల చేయాలని లేదా విద్యార్థుల నుం డి ఫీజులు వసూలు చేసుకునేందుకు అనుమతిం చాలని కోరారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు అసోసియేషన్‌ ప్రతినిదులు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు నరేశ్‌, రాజేందర్‌, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

సీఎం, మంత్రి, విప్‌ చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కథలాపూర్‌: మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌, ప్రభుత్వ విప్‌ ఆది శ్రీనివాస్‌ చిత్రపటాలకు మంగళవారం కాంగ్రెస్‌ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మండలంలోని కలిగోట సూరమ్మ ప్రాజెక్టు పనులు పదేళ్ల క్రితం నిలిచిపోగా.. ఇటీవల పునః ప్రారంభం చేసినం దుకు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. కార్య క్రమంలో కాంగ్రెస్‌ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు ఎం.డీ అజీమ్‌, నాయకులు పులి హరిప్రసాద్‌, కల్లెడ గంగాధర్‌, బోదాస్‌ నర్సయ్య, దూలూర్‌ శ్రీధర్‌, వంగ మహేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవళి

మల్యాల: మండల పరిషత్‌ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ ఆగంతపు రవళి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. 3తో ఎంపీటీసీల పదవీకాలం ముగియ నున్న నేపథ్యంలో మంగళవారం సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ఎంపీటీసీలు సమావేశానికి హాజరైనప్ప టికీ సమస్యలపై ప్రశ్నించలేదు.

క్యాంపు ఖర్చులు ఇవ్వాలని ఎంపీటీసీ వాగ్వాదం..

మల్యాల మండల పరిషత్‌ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తుండగా కార్యాలయం బయట మ్యాడంప ల్లి ఎంపీటీసీ వనిత తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వాలని గొడవకు దిగారు. మాజీ ఎంపీపీ మిట్టప ల్లి విమలపై అవిశ్వాస తీర్మానం, ఎంపీటీసీలు క్యాం పునకు వెళ్లినప్పుడు సభ్యుల కోసం తాను మూడు లక్షల వరకు ఖర్చు చేశానని, ఎంపీపీ పదవి సైతం దక్కకపోగా, కనీసం క్యాంపులో తాను ఖర్చు చేసిన డబ్బులైనా ఇవ్వాలని తోటి సభ్యులతో వాగ్వాదానికి దిగారు. దీంతో కొంతమంది ఎంపీటీసీ వనితతో మాట్లాడి లక్ష వరకు డబ్బులు ఇస్తామని రాజీ కుదిర్చినట్లు తెలిసింది. కార్యక్రమంలో వైఎస్‌ ఎం పీపీ, పోతాని రవి, ఎంపీటీసీలు కొల్లూరి గంగాధర్‌, సంగని రవి, కోఆప్షన్‌ సభ్యుడు అజారోద్దీన్‌, దొంగ అనిత, మరాటి సంజన, క్యాతం పద్మ,నర్సవ్వ, షహానా బేగం వలీ, అధికారులు పాల్గొన్నారు.

మోహన్‌రావుపేటలో శివాజీ విగ్రహావిష్కరణ

కోరుట్ల రూరల్‌: మండలంలోని మోహన్‌రావుపే టలో శివాజీ యూత్‌ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని యూత్‌ సభ్యులు ఆవిష్కరించారు. హిందూ సామ్రాజ్య స్థాపనకు శివాజీ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్‌ మల్లారెడ్డి, యూత్‌ సభ్యులు రాహుల్‌, నక్కరవి, తదితరులు పాల్గొన్నారు.

సపాయి అప్నావో బీమారీ బచావోపై అవగాహన

కోరుట్ల: స్వచ్ఛ సర్వేక్షణ్‌ 2024లో భాగంగా పట్టణం లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులకు సపాయి అప్నావో బీమారి బచావో కార్యక్ర మంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కృష్ణమోహన్‌, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ గజానంద్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కోరుట్ల రూరల్‌: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరి రక్షణకు తోడ్పడాలని జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య అన్నారు. మండలంలోని మాదాపూర్‌లో మంగళవారం ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్‌ ఆదిరెడ్డి, ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, మల్లా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొ న్నారు.

కాంగ్రెస్‌ ప్రభుత్వం యూత్‌ డిక్లరేషన్‌ అమలు చేయాలి

ఇబ్రహీంపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ యూత్‌ డిక్లరేషన్‌ పేరిట యువకులకు న్యాయం చేస్తామని, ప్రకటన చేసిందో దానిని ఖచ్చితంగా అమలు చేయాలని మండలంలోలని బర్థిపూర్‌ మాజీ సర్పంచ్‌ సంగం సాగర్‌ డిమాండ్‌ చేశారు. యువకులకు, విద్యార్థులకు హామీలు నెర వేర్చి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు.

వృద్ధులు, వికలాంగులకు ఉచిత వ్యాన్‌ సేవ ప్రారంభం

గొల్లపల్లి: మండలంలోని లక్ష్మీపూర్‌లో బాదినేని మల్లారెడ్డి లక్ష్మీపూర్‌ పరిసర ప్రాంత వృద్ధులు, విక లాంగులు, గర్భిణులు ఆరోగ్య అవసరాల కోసం ఉచిత వ్యాన్‌ సౌకర్యాన్ని మంగళవారం ప్రారంభిం చారు. ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల పలువురు అభినందించారు. కార్యక్రమంలో కట్ట శివ, ఎంపీటీసీ గోవిందుల లావణ్య, జలపతి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మణ్‌, పాల్గొన్నారు.

5 న ఇసుక డంపులకు వేలం

ధర్మపురి: మండలంలోని తిమ్మాపూర్‌లో ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకున్న అక్రమ ఇసుక డం పులకు జూలై 5న ఉదయం 11.30 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్‌ కృష్ణచైతన్య మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు దరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

ఆరుగురిపై అట్రాసిటీ కేసు నమోదు

సారంగాపూర్‌: మండలంలోని రేచపల్లిలో కులం పేరుతో దూషించిన ఆరుగురిపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం మండలంలోని లచ్చునాయక్‌తండా శివారు గ్రామం కీంనాయక్‌తండాకు చెందిన భూక్య రాము లు, దీటి రాజు నూతుల మహేందర్‌ను జూన్‌ 30న రాత్రి రేచపల్లి గ్రామానికి చెందిన గుర్రం నితిన్‌ తన స్నేహితులతో కలిసి ముగ్గురిని అడ్డగించి అసభ్య పదజాలంతో దూషిస్తూ వారిపై దాడి చేశాడు. దీనిపై రాములు పోలీసులకు ఫిర్యాదు చేయగా, నితిన్‌తో పాటు, ఆయన స్నేహితులు బింగి అరవిం ద్‌, రంగు మణి, నీలి అరవింద్‌, బుర్ర వినయ్‌, మద్దులపల్లి అజయ్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

సహకార సంఘాల వ్యాపారాలు అభినందనీయం



బంక్‌ను ప్రారంభించిన బాపురెడ్డి, నాయకులు

కథలాపూర్‌: సహకార సంఘాలు వ్యాపార రం గాల్లో అడుగులు పెడుతుండటం అభినందనీయ మని మార్క్‌ఫెడ్‌ మాజీ చైర్మన్‌ లోక బాపురెడ్డి అన్నారు. మండలం భూషణరావుపేటలో సొసైటీ ఆధ్వర్యంలో భారత్‌ పెట్రోల్‌, డీజిల్‌ బంక్‌ను కం పెనీ ప్రతినిధులతో కలిసి మంగళవారం ప్రారంభిం చారు. కార్యక్రమంలో భారత్‌ ఆయిల్‌ కంపెనీ కరీం నగర్‌ సేల్స్‌ మేనేజర్‌ శరణ్‌జిత్‌, జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, వైస్‌ చైర్మన్‌ మిట్టపెల్లి లక్ష్మి, డైరెక్టర్లు సీఈవో అరుణ్‌, రైతులు పాల్గొన్నారు.

కోరుట్ల వాసికి లియో క్లబ్‌ మల్టీపుల్‌ అవార్డు

కోరుట్లటౌన్‌: లియోక్లబ్‌ మల్టీపుల్‌ అవార్డును కోరు ట్ల పట్టణానికి చెందిన అమేర్‌ అందుకున్నట్లు మం గళవారం తెలిపారు. హైదరాబాద్‌ లయన్స్‌క్లబ్‌లో లియోక్లబ్‌ మల్టీకాన్‌- 2024 వేడుకలు నిర్వహిం చారు. ఈ మేరకు కోరుట్ల పట్టణంలో ఉత్తమ సేవ లు అందించిన అమేర్‌కు అవార్డు ఆఫ్‌ ఎక్స్‌లెన్స్‌ను లియో మల్టీపుల్‌ ప్రతినిధులు అందజేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గొల్లపల్లి: మండలంలోని అగ్గిమల్ల గ్రామానికి చెందిన పాల సురేశ్‌(44) జీవితం పై విరక్తితో పురుగుల మందుతాగగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై సతీశ్‌ తెలిపారు. సురేశ్‌ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పలు ఆసుపత్రులు తిరిగిన నయం కాక పోవడంతో సోమ వారం పురుగుల మందు తాగాడు. జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తండ్రిని పోషించలేని కొడుకుపై కేసు

గొల్లపల్లి: కన్న తండ్రిని పోషించలేని కొడుకుపై కొత్త చట్టం ప్రకారం పోలీస్‌ స్టేషన్‌లో కేసు నమోదైంది. మండలంలోని వెన్గుమట్ల గ్రామానికి చెందిన చిన్న కోట గౌడ్‌ తన కొడుకు శ్రీనివాస్‌ గౌడ్‌ తనను పోషించడం లేదని మంగళవారం పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.బాధితుడి పిర్యాదు మేరకు సీనియర్‌ సిటిజన్‌ యాక్ట్‌ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీశ్‌ తెలిపారు.

'రైతు భరోసా'పై అభిప్రాయ సేకరణ



భూపతిపూర్‌లో మాట్లాడుతున్న ఏవో ముక్తేశ్వర్‌

రాయికల్‌/పెగడపల్లి/ వెల్గటూర్‌ : జిల్లాలోని పలు సొసైటీల ఆధ్వర్యంలో పలు గ్రామాల్లోని రైతువేదిక లో మంగళవారం రైతు భరోసా పథకంపై రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. వెల్గటూర్‌లో సమావేశానికి మంచిర్యాల జిల్లా డీసీవో రామ్మోహన్‌ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదెకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా పథకం అందించాలని రైతులు సూచిం చారు. పంట సాగు చేసే భూములకు రైతుబంధు ఇవ్వాలని, సన్నరకాల ధాన్యానికి రూ.500 బోనస్‌, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగితే నష్టప రిహారం అందించాలని, పంట బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశాల్లో ఏడీఏలు, ఆయా సింగిల్‌విండోల అధ్యక్షులు, సంఘ డైరెక్టర్లు, ఏవోలు, ఏఈవోలు, సీఈవోలు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు, రైతులు

ఇబ్రహీంపట్నం: రైతులు సమీకృత వ్యవసాయ విధానం వైపు మొగ్గు చూపాలని శాస్త్రవేత్తలు అవ గాహన కల్పించారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతులకు వివిధ పంటలపై శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్‌లో అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త డాక్టర్‌ గోవర్ధన్‌ మాట్లా డుతూ డ్రమ్‌ సీడర్‌ పద్ధతిలో వరి విత్తనాలు వెద జల్లితే రైతులు కూలీల ఖర్చు, పెట్టుబడి తగ్గించు కోవచ్చాన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వ్యవ సాయ సంచాలకులు లావణ్య, ఏవోలు దీపిక,యో గిత, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

గొల్లపల్లి: మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు శాస్త్రవేత్త డాక్టర్‌ గోవర్ధన్‌ వీడియో కాన్ఫరెన్స్‌ ద్వారా అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర వ్యవసాయ పద్ధతులు గురించి రైతులకు వివరిం చారు. కార్యక్రమంలో ధర్మపురి ఏడీఏ రాంచంద్రం, మండల వ్యసాయాధికారి కరుణ, వ్యవసాయ విస్త రణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

యువత వ్యవసాయం చేయాలి

సారంగాపూర్‌: యువత వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రాజేంద్రనగర్‌ శాస్త్రవేత్త గోవర్ధన్‌ అన్నారు. మంగళవారం రైతువేదికలో రైతులకు సమగ్ర వ్యవసాయంపై వీడియాకాన్ఫరెన్స్‌లో పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏవో తిరుప తినాయక్‌, ఏఈవోలు పాల్గొన్నారు.

ఉన్నతంగా పనిచేస్తే ఉద్యోగులకు గుర్తింపు



హన్మంతప్రసాద్‌ను సన్మానిస్తున్న డీఈ, ఏడీఈలు

ఇబ్రహీంపట్నం: ఉన్నతంగా పనిచేసిన వారిని ఆద ర్శంగా తీసుకుని సిబ్బంది పనిచేస్తే అధికారుల మన్ననలు పొందుతారని, ట్రాన్స్‌ కో డీఈ తిరుపతి అన్నారు. మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో మంగళవారం రిటైర్డ్‌ లైన్‌ ఇన్‌ స్పెక్టర్‌ హన్మంతప్రసాద్‌ను సన్మానించి, జ్ఞాపికలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విధి నిర్వహణలో ప్రసాద్‌ ఎలాంటి రిమార్క్‌ లేకుం డా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఏడీఈ మనోహర్‌ మాట్లాడుతూ ప్రసాద్‌ తాత్కాలిక ఉద్యోగిగా, ట్రాన్స్‌కోలో రూ. 150 జీతంతో పనిచేసి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్‌, మెట్‌పల్లిలో పనిచేసి మంచి గుర్తింపు పొందారని తెలిపారు. ఏఈలు, సబ్‌ ఇంజనీర్లు, తోటి ఉద్యోగులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సిబ్బం ది, బంధువులు, కుటుంబసభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఏడీఈలు మనోహ ర్‌, శ్రీనివాస్‌రావు, ఏఈలు సతీష్‌, అమరేందర్‌, రవిలతో పాటు పలువురు ఏఈలు, సబ్‌ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి చెక్కు అందజేత

మెట్‌పల్లిరూరల్‌: మండలంలోని రాజేశ్వర్‌రావుపేట రావుజి వంజరి సంఘ భవన నిర్మాణానికి రాష్ట్ర వం జరి సంఘం తరపున రూ.లక్ష అందజేశారు.ఈ మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మెల శంకర్‌ సంఘ సభ్యులకు మంగళవారం చెక్కును అందజే శారు.

ఇళ్ల ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలి

కథలాపూర్‌: ఇళ్ల ఆవరణలో నీటి నిల్వలు లేకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎంపీవో ప్రవీణ్‌ అన్నారు. గకథలాపూర్‌ మండలం గంభీర్‌పూర్‌, తాండ్ర్యాల గ్రామాల్లో మంగళవారం పారిశుధ్య పనులు పరిశీలించారు. పలువురి ఇళ్లలో నీటి నిల వ్లలను పారబోయించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిం చారు. ఆయన వెంట కార్యదర్శులు కిరణ్‌, రవీంద ర్‌, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ఉన్నారు.

స్కూల్‌ యూనిఫాంలు త్వరగా అందించాలి

జగిత్యాలరూరల్‌: ప్రభుత్వ స్కూల్‌లోని విద్యార్థు లకు యూనిఫాంలు త్వరగా అందించాలని ఏపీఎం గంగాధర్‌ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్‌ మండలం పొరండ్ల, కండ్లపల్లి, లక్ష్మీపూర్‌ గ్రామాల్లోని మహిళా శక్తికుట్టు కేంద్రాలను రెండో దశ యూనిఫాం తయారీని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో రెండో జత కుట్ట పనులు వేగ వంతం చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీసీ రవీందర్‌, వీఏవో రమ, అధ్యక్షురాలు సత్తవ్వ, పద్మ, లావణ్య, రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పెన్షనర్లకు పీఆర్సీ అమలు చేయాలి

జగిత్యాలటౌన్‌: బీఎస్‌ఎన్‌ఎల్‌, ఎంఎన్‌ఎల్‌ రిటైర్డ్‌ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింప చేయాలని అసోసియే షన్‌ కార్యదర్శి ఇల్లెందుల పురుషోత్తం డిమాండ్‌ చేశారు. పెన్షనర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో మం గళవారం జిల్లా కేంద్రంలోని బీఎస్‌ఎన్‌ఎల్‌ కార్యా లయం ఎదుట రిటైర్డ్‌ ఉద్యోగులు ఆందోళన చేప ట్టారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ 2007 నుండి రిటైర్డ్‌ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింప చేయడం లేదన్నారు.కార్యక్రమంలో అధ్యక్షుడు నర్సయ్య, ఆర్గనైజింగ్‌ కార్యదర్శి పి రాజయ్య ప్రతినిధులు సుధాకర్‌,మన్మోహన్‌ ఉన్నారు.

బోనాల పోస్టర్‌ ఆవిష్కరణ

జగిత్యాలటౌన్‌: మేదిని లలిత కళాక్షేత్రం ఆధ్వర్యం లో రూపొందించిన తెలంగాణ బోనాల పండగ పోస్టర్‌ను మంగళవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవిష్క రించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ బోనాలు తెలంగాణ సంస్కృతిలో భాగమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ నాయకులు గాజంగి నం దయ్య, అడువాల లక్ష్మణ్‌, నాట్యాచార్యులు, మేధిని లలిత కళాక్షేత్రం నిర్వాహకులు బొమ్మిడి నరేశ్‌ పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ సరఫరా నిలిపివేత

రాయికల్‌: మండలంలోని అల్లీపూర్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలోని అల్లీపూర్‌, కిష్టంపేట, సింగరావుపేట, శ్రీరాంనగర్‌, కుర్మపల్లి గ్రామాల్లో బుధవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ హరీశ్‌ ఒక ప్రకటనలో తెలిపారు.

స్థల పరిశీలన

రాయికల్‌: పట్టణంలోని నాగుల తూములోని పంట కాలువలో డ్రెయినేజీ కల్వకుండా ఉండేందుకు డ్రెయినేజీ నిర్మాణానికి ఇటీవల రూ.20 లక్షలతో ప్రతిపాదనలు పంపించగా మంగళవారం ఇరిగేషన్‌ ఎస్‌ఈ ఓఅండ్‌ఎం సంజీవ్‌ పరిశీలించారు. త్వర లోనే పనులు చేపడతామని పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్‌ చైర్మన్‌ మోర హన్మండ్లు, ఎస్‌ఈ శ్రీనివాస్‌రావు గుప్తా, డీఈ విష్ణుగిరి, భాస్కర్‌, ఏఈ ధనుంజయ్‌ ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్‌ పంపిణీ

రాయికల్‌: పట్టణంలోని ఇందిరానగర్‌ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 42 మంది విద్యా ర్థులకు మంగళవారం ఫ్రెండ్స్‌ వెల్ఫేర్‌ చారిటబుల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో లాంగ్‌నోట్‌బుక్స్‌, స్టేషనరీ పం పిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్‌ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్‌,విక్రమ్‌,సన్ని,చింటు, బంటి పాల్గొన్నారు.

దాడి కేసులో ముగ్గురికి మూడు నెలల జైలు

గొల్లపల్లి: మండల కేంద్రానికి చెందిన కచ్చు లిం గయ్య అతని కుటుంబ సభ్యులపై దాడి చేసిన కేసు లో నిందితులైన ఈర్ల కొంరయ్య, అనిల్‌, బోడపట్ల మహేశ్‌కు మూడునెలల జైలు శిక్ష, రూ.రెండు వేల చొప్పున జరిమానా విధిస్తూ జగిత్యాల సెకండ్‌ అడి షినల్‌ జ్యుడిషియల్‌ ఫస్ట్‌క్లాస్‌ మేజిస్ట్రేట్‌ జె.వినిల్‌ కుమార్‌ తీర్పు చెప్పినట్లు ఎస్సై సతీశ్‌ తెలిపారు. గతంలో బీరయ్య పట్నాల సందర్భంగా పాత పగ లను మనసులో పెట్టుకుని కచ్చు లింగయ్య, అతని కుటుంబ సభ్యులపై ముగ్గురు తీవ్రంగా కొట్టి గాయ పరిచారని పేర్కొన్నారు. సాక్షుల తరపున పబ్లిక్‌ ప్రాసిక్యూటర్‌ రజిని వాదించారు. నిందితులకు శిక్ష పడటంలో సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచిన ఎస్సై చిర్ర సతీశ్‌, కోర్టు హెడ్‌కానిస్టేబుల్‌ దాసరి ఎల్లయ్యను ఎస్పీ అశోక్‌ కుమార్‌ అభినందిం చారు.